
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
గురువారం 20-6-2024
పేజీలు :8



## నీట్ పరీక్ష లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్...

- సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి,పేపర్ లీకేజ్ పై నరేంద్ర మోడీ బాధ్యత వహించి దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి -కోట రమేష్
- నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగించాలి-డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్

5 లో



## పాలేరుకు మూడేళ్లలోపే...!
# ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

### త్వరలోనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డు, పెన్షన్

### కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**కూసుమంచి జూన్ 19 ప్రజా జ్యోతి :** పాలేరు నియోజకవర్గంలోని ఇళు లేని పేదలందరికీ మూడేళ్లలోపే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలం జీళ్లచెర్వు, కేశవాపురం, ధర్మతండా, పోచారం, కిష్టాపురం, పాలేరు, ఎర్రగడ్డ తండా, నర్సింహులగూడెం, సంధ్యా తండా, లాల్ సింగ్ తండా, గెగోళ్ళపల్లి, చౌటపల్లి, బోడియా తండా తదితర గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలేరు ప్రజలు తనను భారీ మెజారిటీతో గెలిపించారని వారి రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. అతి కొద్దిరోజుల్లోనే అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్లను అందిస్తామని తెలిపారు. వచ్చేనెల నుంచి రైతు రుణమాఫీని అమలు జరుగుతుందని పేర్కొన్నారు. పేదోళ్ల ప్రభుత్వంలో పేదవారి కోరికలు అన్ని తీరుతాయన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్డు, డ్రైనేజిలను మొదటి ఏడాదిలోనే పూర్తి చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని ప్రతీ ఒక్కరి సమస్యను తీరుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో పొంగులేటితో పాటు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కూసుమంచి మండలంలోని పలువురు కల్యాణలక్ష్మి లబ్దిదారులకు పాలేరు గ్రామంలో చెక్కులను అందించారు.

## ఖమ్మంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన
# టీ యు డబ్ల్యు జే (ఐజేయు) మహాసభలు

- అధ్యక్ష ఉపన్యాసం చేసిన డాక్టర్ కూరపాటి ప్రదీప్
- కొద్ది రోజుల్లోనే జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు...
- హెల్త్ కార్డులతో సహ డిమాండ్లన్నీ పరిష్కరిస్తా
- టియూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభల్లో
- రాష్ట్ర సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- జర్నలిస్టులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి..
- మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి




**ఖమ్మం ప్రతినిధి జూన్ 19 ప్రజా జ్యోతి:** జర్నలిస్టులకు కొద్దిరోజుల్లోనే ఇళ్లస్థలాలు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్,సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం ఉషాహరి కన్వెన్షన్‌లోని అమర్‌నాథ్ ప్రాంగణంలో జరుగుతున్న టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర మూడో మహాసభలను మంత్రి ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత పదేళ్లుగా జర్నలిస్టులు భావ ప్రకటన చేయడానికి కూడా ఎంత ఇబ్బంది పడ్డారో అందరికీ తెలుసునని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం జర్నలిస్టుల డిమాండ్లను నూరుశాతం పరిష్కారం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రధానంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి కొన్ని చోట్ల మంజూరైనప్పటికీ కోర్టులో వివాదం ఉందని, వాటి ద్వారా క్లియరెన్స్

మిగతా 4లో



# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

▶▶ జిల్లా ప్రధాన ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ ▶▶ ఆసుపత్రి సేవలపై స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి జూన్,19 ప్రజా జ్యోతి:** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక జిల్లా ప్రధాన ఆసుపత్రిని సందర్శించి జనరల్, శస్త్ర చికిత్స విభాగాలు, ప్రసూతి వార్డులలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను స్వయంగా రోగుల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాతాశిశు కేంద్రంలోని కుటుంబ నియంత్రణ, ఎఎన్సి ఓపి, స్కానింగ్ గదులను పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది వస్తున్నది, ఏ ఏ సేవలు అందిస్తుంది అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వార్డుల్లో బాలింతలను వైద్య సేవల గురించి, భోజనం గురించి, సిబ్బంది పట్టింపు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకులతో ఆసుపత్రిలో సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగుల సహాయకులు సేవలు చాలా బాగున్నట్లు, వైద్యం మంచిగా అందుతున్నట్లు కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల ను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరును అడిగి తెలుసుకున్నారు. కొత్తగా నమోదులు ఎన్ని అయినవి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ˇలెక్టర్ తనిఖీల సందర్భంగా ఆసుపత్రి పర్యవేక్షకులు డా. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ డా. అమర్ సింగ్, డా. రాంబాబు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.





## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కల్లూరు జూన్ 19(ప్రజా జ్యోతి) :** పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రధాన అనుచరులు కిసాన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం బ్రమ్మా రెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు పట్టణంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను వారు జరుపుకున్నారు.వారు బారీ కేక్ కట్ చేసి,మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ అధ్యక్షులు శీలం బ్రమ్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇజ్జగాని శ్రీలత సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వనుకూరు నరసింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ కల్లూరు మండల బీ సీ సెల్ మండల అధ్యక్షులు గోసు వెంకటకృష్ణ, అయులూరి శ్రీనివాసరెడ్డి,యరమల నర్శిరెడ్డి,బాజీ అబ్జల్, రావూరి సీతారాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయవంతమైన వైద్య శిబిరం



**చింతకాని జూన్ 19 (ప్రజా జ్యోతి):** పాక్షిక పక్షవాతం వికలాంగులకు ఫిజియోథెరపీ చికిత్స మండల పరిధిలో లచ్చగూడెం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫిజియోథెరపీ వైద్య శిబిరం బుధవారం విజయవంతమైందని డాక్టర్ వల్లూరి వసంత తెలిపారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ లచ్చగూడెం భవిత కేంద్రం లో నిర్వహించిన ఫిజియోథెరపీ క్యాంపుకు శారీరక మరియు పాక్షిక పక్షవాతం (సెరిబ్రల్ పాల్సి) వంటి వైకల్యాలతో బాధపడుతున్న 19 సంవత్సరాలలోపు చిన్నారులు వారి తల్లిదండ్రులతో హాజరై ఈ వైద్య శిబిరాన్ని వినియో గించుకున్నారు అన్నారు ఇంకా మండలంలో ఎలాంటి పాక్షికపక్షలతో కలిగే ఉన్న పిల్లలు భవిత కేంద్రాలకు తీసుకురావాలని వారికి మెరుగైన వైద్యం అందించి ఫిజియోథెరపీ చేయడం జరుగుతుందని ఆమెకు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యురాలు వి. వసంత, మరియు దివ్యాంగ బాలబాలికల మండల ఉపాధ్యాయుడు, కవి కొండల శ్రీనివాస కృష్ణారావు ఐఈ ఆర్ పి, భూక్యా దస్లి కేర్ గివింగ్ వాలంటీర్ లలిత కుమారి పాల్గొన్నారు




## దయాకర్ రెడ్డికి శు భాకాంక్షలు తెలిపిన సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు.

**కారేపల్లి,జూన్19, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మేనల్లుడు, ఖమ్మం పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జీ తంబురి దయాకర్ రెడ్డిని బుధవారం సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.దయాకర్ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన సందర్భంలో ఖమ్మం మంత్రి కార్యాలయంలో బుధవారం సింగరేణి మండల నాయకులు ఆయనను కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలపై చర్చించినట్టు మండల నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,మల్లెల నాగేశ్వరరావు,డేగల ఉపేందర్,నున్నా కాంతయ్య, బండారి మురళీ,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి మంత్రి పొంగులేటి పర్యటన వాయిదా



**ఖమ్మం ఖమ్మం ప్రతినిధి జూన్ 19 ప్రజా జ్యోతి:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం నాటి (రేపటి) పర్యటనను వాయిదా వేసినట్లు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లో పర్యటన జరగాల్సి ఉండగా హైదరాబాద్ లో జరిగే ముఖ్య సమావేశాల్లో పాల్గొననున్నందున పర్యటనను వాయిదా వేసినట్లు వివరించారు. కావున స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గమనించి సహకరించగలరని కోరారు.

## కర్ణాటి.కృష్ణమూర్తి రిమాండ్ తిరస్కరణ

**ఖమ్మం లీగల్ జూన్ 19 ప్రజాజ్యోతి:** ఖమ్మం మున్సిపల్ బి ఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ 41వ డివిజన్ కార్పొరేటర్ కర్ణాటి కృష్ణమూర్తి రిమాండ్ ను న్యాయమూర్తి తిరస్కరించారు. ఖానాపురం హవేలీ పోలీసులు నమోదు చేసిన క్రైమ్ నెంబర్ 331/2024 %బ/ంవ౩% 420, 447 ,427, సెక్షన్ 3 ఆఫ్ పి డి పి పి యాక్ట్ క్రింద నమోదు చేసిన కేసు వివరాలు, ది .17/6/24 న కేసు నమోదు చేశారు. ఫిర్యాది ఖమ్మం అర్బన్ తాసిల్దార్ కు నిందితుడు జీవో నెంబర్ 59 ప్రకారం సర్వేనెంబర్ 86/ఇ లో గల స్థలాన్ని రెగ్యులర్ కై దరఖాస్తు చేయగా అధికారులు తిరస్కరించారు. తనది కాని స్థలాన్ని తనదిగా పేర్కొంటూ ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టించారని తహసిల్దార్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసు లు మంగళవారం వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ కు తరలించగా ,ఇంచార్జ్ రెండవ అదనపు మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి వినుకొండ మాధవి రిమాండ్ రిపోర్టును పరిశీలించగా పోలీసులు 41 సిఆర్పిసిని ఫాలో కాలేదని రిమాండ్ ను తిరస్కరించగా పోలీసులు నిందితుడిని వెనుకకు తరలించారు. కర్ణాటీ కృష్ణమూర్తి తరఫున న్యాయవాదులు తమ వాదనలను న్యాయమూర్తికి వినిపిస్తూ రిమాండ్ ను తిరస్కరించాలని న్యాయమూర్తిని అభ్యర్థించారు. న్యాయవాదులు తిరుమలరావు సుగుణ రావు, వెంకట్,లలితలు వాదించారు.

# నులిపురుగుల నిర్మూలన పై అవగాహన ర్యాలీ



**ఎర్రుపాలెం, జూన్19, ప్రజాజ్యోతి :** మండలంలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరపున గ్రామంలో 20వ తేదిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా 1నుండి 19 సవంత్సరాల వయస్సు గల బాల, బాలికలకు అంగన్వాడి, పాఠశాలలు, కళాశాలలో నులి పురుగు నివారణ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని, దీనిని అందరూ వినియోగించుకొని ఆరోగ్యవంతమైన పిల్లల కోసం మాత్రలు వేయించి పిల్లలను రక్తహీనతకు గురి కాకుండా నివారించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యురాలు డాక్టర్ శశి పూర్ణ, డాక్టర్ వెంకట్ లాల్, ఆర్‌బిఎస్ కె డాక్టర్ ప్రేమ్ కుమార్, సిహెచ్ఓ కాంతమ్మ, పి హెచ్ ఎన్ రాణి, హెల్త్ అసిస్టెంట్ శాయిరెడ్డి, వైద్యసిబ్బంది, అశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి జూన్19 ప్రజా జ్యోతి,ఆర్‌సి:** మాజీ ఏఐసీసీ అధ్యక్షుడు, పార్లమెంట్ అభ్యర్థి అయిన రాహుల్ గాంధీ 55 వ జన్మదిన వేడుకలను బుధవారం ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ వారి ఇంటి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి అందరికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని కీలక బాధ్యత తో ముందుకు తీసుకెళుతున్నారని ఇలాంటి నాయకుడు మన దేశానికి చాలా అవసరం అని కొనియాడారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పాలు బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల నరసింహారావు గాదె చెన్నారావు కమల్ పాష గొర్లమారి రామ్మోహన్ రెడ్డి వెచ్చారాం ప్రసాద్ పల్లె రామకృష్ణ దొడ్డ శ్రీనివాసరావు ఆనంద్ డాక్టర్ కిరణ్ ఐదు మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రాష్ట్ర మహాసభలకు తరలిన సింగరేణి మండల పాత్రికేయులు.



**కారేపల్లి, జూన్ 19, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఐజేయు) మూడవ రాష్ట్ర మహాసభలు ఖమ్మంలో బుధవారం జరుగుతున్న సందర్భంగా సింగరేణి మండల జర్నలిస్టులు ఆ సంఘం మండల కన్వీనర్ తేళ్ళ శ్రీనివాసరావు నేతృత్వంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కన్వీనర్ తేళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మూడో మహాసభ విజయవంతంగా నిర్వహించేందుకు ఖమ్మం జిల్లా సంఘం సభ్యులు ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లను నిర్వహించారన్నారు. సుమారు 65 సంవత్సరాల చరిత్ర కలిగిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సంఘానికి అనుబంధంగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘానికి కొనసాగింపుగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఏర్పడిందన్నారు. ఈ సభకు సుమారు ఏడు రాష్ట్రాల నుంచి ప్రతినిధులు వచ్చి తమ ఉపన్యాసాన్ని అందించారు. జిల్లా నాయకత్వం ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించి అభినందించారన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై జర్నలిస్టుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘటించారన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర పాత్రికేయం క్రమశిక్షణ, నైపుణ్యం దిశగా పయనిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు కొండపల్లి వెంకటేశ్వర్లు, ఏపూరి లక్ష్మీనారాయణ, కొత్తూరు శ్రీనివాస్, చిన్ని ప్రవీణ్ కుమార్, ముక్క వెంకటేశ్వర్లు, బానోత్ బాలు, జంగా నరేష్, బోడ అశోక్, భయ్యా నాగేశ్వరరావు, ఆదేర్ల నాగరాజు, ఆదెర్ల శంకర్, రాధా గోవిందు, సతీష్, భూక్యా రామ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజంలో సమానత్వం సాధ్యం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

- విద్యకు తొలి ప్రాధాన్యత ఇస్తాం జిల్లా కలెక్టర్
- విద్యాశాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి జూన్ 19 ప్రజా జ్యోతి:** విద్యతోనే సమాజంలో సమానత్వం సాధ్యమని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యకు తొలి ప్రాధాన్యతనిస్తామని అన్నారు. విద్యాశాఖలో ప్రాధాన్యత ఇవ్వవలసిన అంశాలపై ఆయన మార్గదర్శనం చేశారు. ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం పాఠశాలలో అవసరమైన భౌతిక వనరులు, మౌళిక సదుపాయాలు కల్పిస్తోందని తెలిపారు. సకాలంలో విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం వంటివి అందిస్తున్నామన్నారు. విద్యార్థుల నమోదు శాతం, నిలకడ మరింత పెరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని ఆయన తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు నూరు శాతం ఉండేలా అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఒక్కరోజు ఒక విద్యార్థి పాఠశాలకు గైర్హాజరైతే దానికి కారణం తెలుసుకొని ఒక రిజిస్టర్లో నమోదు చేయాలని, తరచుగా విద్యార్థులు గైర్హాజరైతే సంబంధిత పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు ఆ విద్యార్థుల కుటుంబ సభ్యులతో మాట్లాడి, విద్యార్థి గైర్హాజరును తగ్గించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల హాజరు ఎంత ముఖ్యమో, ఉపాధ్యాయుల హాజరు కూడా అంతే ముఖ్యమని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ తమ విధి నిర్వహణను చేయాలని ఆయన అన్నారు. ఇకనుంచి ప్రతిరోజు విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును జిల్లా స్థాయి వరకు మానిటర్ చేయాలనికలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల నమోదు, నిలకడను పెంచడానికి పిటిఎం సమావేశాలు ఉపయోగపడతాయని తెలిపారు. అందువల్ల పిటిఎం కు పూర్తిస్థాయి ప్రాధాన్యత నివ్వాలని కోరారు. పిటిఎం (పేరెంట్, టీచర్స్ మీటింగ్) లో చేపట్టవలసిన అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ కూడా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఒక వారం రోజుల్లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో తప్పనిసరిగా బేస్ లైన్ టెస్ట్ నిర్వహించాలని, తదనంతరం క్లస్టర్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి, విద్యార్థుల నమోదు నిలకడ, బేస్ లైన్ టెస్ట్ ఫలితాలు ఇతర అంశాలపై చర్చించాలని తెలిపారు. అనంతరం మండల స్థాయిలో ప్రధానోపాధ్యాయుల సమావేశాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఈ. సోమశేఖర్ శర్మ, సీఎంఓ వై. రాజశేఖర్, ఏఎంఓ కె. రవికుమార్, కోఆర్డినేటర్లు రామకృష్ణ, భూలక్ష్మి , భాను ప్రకాష్, పాపారావు, డిఎస్ఓ జగదీష్, ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.



# కర్నాటి అక్రమ అరెస్ట్

**రఘునాథపాలెం:** ఖమ్మం మున్సిపల్ కార్పొరేటర్, బీఆర్ఎస్ సీనియర్ నేత, ఆ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణను ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీసులు మంగళవారం అక్రమంగా అరెస్ట్ చేశారు. ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సీహెచ్ స్వామి ఫిర్యాదు మేరకు కృష్ణపై కేసు నమోదు చేసినట్లు సీఐ భానుప్రకాశ్ తెలిపారు. తెల్లవారుజామున 6 గంటలకే ఆకస్మికంగా ఇంటికి వచ్చిన పోలీసులు.. విచారణ పేరుతో అరెస్ట్ చేసి స్టేషన్‌కు తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో స్టేషన్ వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ స్టేషన్ ఎదుట నినాదాలు చేశారు. అనంతరం అక్రమంగా అరెస్ట్ చేసిన తమ పార్టీ నాయకుడిని తక్షణమే విడుదల చేయాలని కోరుతూ ఖమ్మం ఏసీపీ రమణమూర్తికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా మచ్చలేని నాయకుడిగా పేరున్న 41వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ అరెస్ట్ అక్రమమని అన్నారు. దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేసి అక్రమంగా కేసులు పెడుతోందని విమర్శించారు. కర్నాటి కృష్ణపై పెట్టిన కేసు విచిత్రంగా ఉందన్నారు. ఎన్నెస్పీ కాలువ నిర్మాణంలో భాగంగా నాటి ప్రభుత్వం కర్నాటి కృష్ణ సొంత భూమిని తీసుకుందని గుర్తుచేశారు. ప్రస్తుతం ఎన్నెస్పీ కాలువ గట్టుపై నివసిస్తున్న అనేక మంది పేదలు ఆ స్థలాల రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. తమ పార్టీ నేత కృష్ణ కూడా 59 జీవో కింద రెగ్యులరైజేషన్ కోసం అధికారులకు దరఖాస్తు చేసుకున్నాడని వివరించారు. అయితే ఆ దరఖాస్తును పరిశీలించిన అధికారులు.. కృష్ణ పొజీషన్‌లో లేకపోవడం కారణంగా ఇప్పటికే తిరస్కరించినట్లు చెప్పారు. అయినప్పటికీ అసలు దరఖాస్తు చేసుకోవడమే తప్పంటూ అతడిని అక్రమంగా అరెస్ట్ చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఆరు గ్యారెంటీల కోసం వేలాది మంది దరఖాస్తు చేసుకున్నారని.. వారి దరఖాస్తులు తిరస్కరణకు గురైతే ఆ దరఖాస్తులన్నీ అక్రమమేనంటూ ప్రజలందరినీ అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. అంతేగాక 59 జీవో కింద 3 వేలకు పైచిలుకు దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని.. వారిని కూడా అరెస్టు చేస్తారా ప్రశ్నించారు. ప్రజాపాలనపై దృష్టి పెట్టకుండా బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేసే ఇలాంటి దుశ్చర్యలు సరైనవి కావని స్పష్టం చేశారు. కర్నాటి కృష్ణ అక్రమ అరెస్ట్ విషయం గురించి తెలుసుకున్న మాజీ మంత్రు లు కేటీఆర్, పువ్వాడ అజయ్‌కుమార్ కూడా హైదరాబాద్ నుంచి వస్తున్నట్లు తెలిపారు. తమ పార్టీ నాయకుడిని తక్షణం విడుదల చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఆందోళన చేసిన వారిలో కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు డోకుపర్తి సుబ్బారావు, బత్తుల మురళి, బిచ్చాల తిరుమలరావు, మేకల సుగుణారావు, దిలీప్, జక్కుల లక్ష్మయ్య, పగడాల నరేందర్, లింగనబోయిన సతీశ్, అరెంపుల వీరభద్రం, షేక్ షకీనా, షేక్ ఉస్మాన్, పొదిల నాగరాజు, వీరయ్య, అబ్బాస్, ఈదుల రాజేశ్ తదితరులు ఉన్నారు. ప్రభుత్వ భూమి రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు చేసి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించాడనే ఆరోపణలతో బీఆర్ఎస్ నాయకుడు, కేఎంసీ 41వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఖమ్మం మూడో అదనపు న్యాయస్థానం తప్పుపట్టింది. ముందస్తు నోటీసులు జారీ చేయకుండా అరెస్ట్ చేసిన విధానం చట్టబద్ధంగా లేదని పోలీసులను కోర్టు మందలించింది. ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సీహెచ్ స్వామి ఫిర్యాదు మేరకు ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీసులు కర్నాటి కృష్ణపై కేసు నమోదు చేశారు. మంగళవారం తెల్లవారుజామున ముందస్తు సమాచారం లేకుండా అరెస్ట్ చేశారు. ఈ అరెస్టును తప్పుపడుతూ బీఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాదులు బిచ్చాల తిరుమలరావు, మేకల సుగుణారావు, దిలీప్‌చౌదరి, తన్నీరు లలిత, చింతల వెంకటేశ్వర్లు ఖమ్మం కోర్టును ఆశ్రయించారు.


# నీట్ పరీక్ష లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలిడివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్...




**ఖమ్మం ,జూన్ 19 ప్రజా జ్యోతి:** నీట్ పరీక్ష లీకేజీ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను కచ్చితంగా శిక్షించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం నిర్మల హృదయ స్కూల్ సెంటర్లో డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నీట్ పరీక్షలు లీకేజ్ వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ అధ్యక్షుడు సభలో కోట రమేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ పరీక్ష లీకేజీ పై తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించి నిందితుల పైన కఠినమైనటి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని ఆయన అన్నారు దేశ భవిష్యత్తుతో మోడీ చలగాటమాలడం సరికాదన్నారు దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే విద్యార్థుల పరీక్షలలో పద్ధతులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు బిజెపి అధికారంలో ఉన్నంటి రాష్ట్రాల్లోనే ఎందుకు పేపర్ లీకేజీలు అవుతావని ఆయనే సందర్భంగా ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పరీక్ష కన్నా ముందే పేపర్ల లీకేజ్ అవుతుంటే ఆట బొమ్మలాడుతున్నట్లుగా వ్యవహరించే తీరు సరైన పద్ధతి కాదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసి మాయల పకీరు మాటలు చెప్పుతూ పూట గడపాలని చూస్తా ఉండడం సరికాదన్నారు ఇప్పటికైనా నీట్ పరీక్షను రద్దుచేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చింతల రమేష్, సత్తెనపల్లి నరేష్ ,పటాన్ రోషినికాన్ , శీలం వీరబాబు,కూరపాటి శ్రీను, గుమ్మ ముత్తారావు, బొడ్డు మధు, షేక్ నాగురు పాషా, చిత్తార్ మురళి, రావులపాటి నాగరాజు, శభాష్ రెడ్డి సాయి రాకేష్, ఎర్ర సాయి, ఎర్ర నగేష్, తాటి వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**పాల్గొన్న మంత్రి పొంగులేటి, డిసిసి అధ్యక్షులు**

**ఖమ్మం టౌన్ జూన్ 19 ప్రజా జ్యోతి:** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే ప్రజా నాయకులు రాహుల్ గాంధీ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు. కష్ట జీవుల తోడు ఆయన మనస్తత్వం అని, త్యాగం ఆయన వారసత్వం అని ఈ దేశపు రేపటి ఆశల రాజర్షి రాహుల్ గాంధీ అని కొనియాడారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనవాసరెడ్డి రెడ్డి గారిని శాలువాతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో.. మాజిలు పోట్ల నాగేశ్వరరావు,బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మెన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు,ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు, జిల్లా సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్,జిల్లా %ాదీజ% సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, బొమ్మి డి శ్రీనివాస్ యాదవ్ , గజ్జి సూర్యనారాయణ, పల్లెబోయిన భారతి చంద్రం, మండడపు లక్ష్మి మనోహర్,మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, తాళ్లూరి హనుమంతరావు, బెడద సత్యనారాయణ, నగర మైనారిటీ ,%×చీుఖజ% అధ్యక్షులు షేక్ అబ్బాస్ బేగ్, నరాల నరేష్,నగర కాంగ్రెస్ నాయకులు మహమూద్, బండి నాగేశ్వరరావు, బొజెడ్ల సత్యనారాయన, జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు కొట్టేముక్కల నాగేశ్వరరావు, ప్రతిభారెడ్డి, బచ్చలికూర నాగరాజు, జెర్రిపోతుల అంజని కుమార్, యడవల్లి నాగరాజు, తవిడబోయిన రవి, రియాజ్, నూకారపు వెంకటేశ్వరరావు, ఫజల్, బెజ్జం గంగాధర్, సుబాని, నాగటి ఛంద్రం, దోన్వాన్ వెంకట్రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

